ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

# వేమన కవిత్వం - తులనాత్మక పరిశీలన

బి. సైదారావు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం

**Article Received:** 02/04/2025; **Article Accepted:** 28/04/2025; **Published Online:** 29/04/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.22118

## Abstract

ఈ వ్యాసం తెలుగు సాహిత్యంలోని ప్రముఖ ప్రజాకవి వేమన కవిత్వాన్ని తులనాత్మక దృష్టితో పరిశీలిస్తుంది. వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని కుల, మత, మూఢనమ్మకాలపై తీవ్ర విమర్శలు గుప్పించి సంఘ సంస్కరణకు కృషి చేసిన విప్లవ కవిగా నిలిచాడు. ఆయన భావజాలాన్ని తెలుగు మరియు ఇతర భారతీయ భాషల ప్రజాకవుల కవిత్వంతో పోల్చి విశ్లేషించడం ఈ పరిశోధన ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా పోతులూరి వీరబ్రహ్మం, అన్నమాచార్యులు, కబీర్ దాసు, సర్వజ్ఞుడు వంటి కవుల రచనలలోని సామాజిక చైతన్యాన్ని వేమన కవిత్వంతో తులనాత్మకంగా పరిశీలించింది. కులవ్యవస్థ నిరసన, విగ్రహారాధన ఖండన, మతసామరస్యం, హేతువాద దృక్పథం వంటి అంశాలలో కనిపించే సారూప్యాలు మరియు భేదాలను ఈ వ్యాసం విశదీకరించింది. వేమన కవిత్వంలోని విప్లవాత్మక స్వరం, ప్రజల భాషలో వ్యక్తీకరణ, సామాజిక మార్పు పట్ల నిబద్ధత ఇతర కవుల కంటే ప్రత్యేకమైనవిగా నిరూపించబడినాయి. భారతీయ ప్రజాసాహిత్య సంప్రదాయంలో వేమనకు ఉన్న విశిష్ట స్థానాన్ని ఈ అధ్యయనం స్పష్టం చేస్తుంది.

Keywords: వేమన, తులనాత్మక సాహిత్యం, ప్రజాకవిత్వం, సంఘ సంస్కరణ,కులవ్యవస్థ నిరసన

తెలుగు సాహిత్యంలో విప్లవ, సంస్కరణ భావాలను ప్రవేశపెట్టిన వారిలో అగ్రగణ్యుడు, విప్లవ కవి, ప్రజాకవి వేమన. కులాల పేరుతో, మతాల పేరుతో వివిధ సాంఘిక దురాచారాలతో సమాజం వర్గాలుగా చీలికలు చీలికలైన తరుణంలో తన పద్యాలనే ఆయుధాలుగా మలిచి సమాజంలోని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

లోపాలపై సంధించిన విప్లవ కవి, సమాజంలోని వివిధ దురాచారాలను, మూఢాచారాలను, మత సాంఘిక మూఢనమ్మకాలపై తిరుగుబాటు లేవదీసిన సంఘ సంస్కరణోద్యమ కారుడు అటువంటి ప్రజా హృదయ సింహాసనంలో నిత్య చక్రవర్తిత్వం నిర్వహించే వేమన జీవితం గురించి కానీ, ఆయన యొక్క పుట్టుపూర్వోత్తరాలు, నివాస స్థలం గురించి కానీ ఎటువంటి ఆధారాలు దొరకడం లేదు. ప్రస్తుతం లభించిన పద్యాల ఆధారంగా ఆయన యొక్క జీవితాన్ని, కాలాన్ని నిర్ణయిద్దామన్నా అందులో ఎన్ని ప్రక్షిప్తాలు ఉన్నాయో తెలుస్తూనే ఉంది. ముఖ్యంగా అనేకమైన పద్యాలు ఆయన కాలం, జీవితం, పుట్టుపూర్వోత్తరాలు, నివాస స్థలం వంటి విషయాలను విశేషాలను తెలియజేస్తున్నా అందులో చాలావరకు విరుద్ధమైన అంశాలను పేర్కొంటున్నాయి. ఒకే విషయమై రెండు మూడు పద్యాలు విరుద్ధమైన అంశాలను తెలపడం ద్వారా ఆ పద్యాలు వేమన తరువాత కాలంలో కొంతమంది దుష్ట కవులు చొప్పించిన ప్రక్షిప్త పద్యాలుగా చెప్పవచ్చు. అందువల్ల ఆయన కాల నిర్ణయం మరియు జీవిత విశేషాలను చరిత్రకారులకు ముఖ్యంగా సాహిత్య చరిత్రకారులకు మరియు విమర్శకుల యొక్క వాక్కుల ఆధారంగా కొంత వరకు ప్రామాణికమైన దేశకాల పరిస్థితులను పేర్కొనెదను. ముఖ్యంగా వేమన కాలం 15`16 శతాబ్దాల మధ్యకాలంగా విమర్శకుల అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. అదే విధంగా ఆయన ప్రాంతం కొండవీడు అని, మరణం కదిరిలోని కటారిపల్లెలో జరిగిందనీ ఇప్పటికీ అక్కడ ఆయన సమాధి ఉందని ఆధారాలు కలవు. అదే విధంగా ఆయన జీవితం గురించి అనేకమైన కథలు ముఖ్యంగా వేమన వేశ్యాలోలత్వం, వ్యవసాయం చేయడం, పరుసవేది విద్య, అభిరామయ్య కథ మొదలైన అనేక అంశాలు వేమన జీవితం గురించి తెలుపుతున్నాయి. వేమన వైరాగ్యంలోకి వచ్చిన తరువాత ఆయన అనుభవం ఆధారంగా మరియు సమాజంలోని లోపాలను చూసి వాటిని విమర్శిస్తూ, అదిక్షేపిస్తూ ప్రజల భాషలో ప్రజలకు అర్థమయ్యే వ్యవహారికంలో, అందరికీ అందుబాటులో వుండే దేశీ చందస్సు ఆటవెలదిలో అనేకమైన పద్యాలను చెప్పడం జరిగింది. అందువల్లనే ఆయన ప్రజాకవి, ప్రజల కవి అయ్యాడు. అటువంటి వేమన కాలం నాటికి, ఆయన ప్రబావం వలన వివిధ భాషలలో వచ్చిన ప్రజా సాహిత్యాన్ని ప్రజా కవులను ఆధారంగా చేసుకుని, వ్యాసపరిధిని దృష్టిలో ఉంచుకుని ఆయన కవిత్వం ఆధారంగా వివిధ భాషలలోని ప్రజా కవిత్వ ఛాయలను తులనాత్మకంగా పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

తుల అంటే త్రాసు, తులనం అంటే సమానమౌతుందా అని చూడటం. అంటే రెండో మరో రచనలను ` అవి కథలైనా, నాటకాలైనా, నవలలైనా, కావ్యాలు, సినిమాలు వేటినైనా సజాతీయమైన వాటిని పోల్చి చూసి వాటి స్థాయిని నిర్ధారణ చేయడం తులనాత్మక సాహిత్య పరిశీలన అనవచ్చు. అందువలన వేమనను ఆ కాలం నాటి తెలుగు కవులు మరియు ఇతర భాషలలో వచ్చిన సాహిత్యం ఆధారంగా రెండు విధాలుగా పరిశీలన చేయవచ్చు. ముందుగా (1) తెలుగు నాట వేమన ప్రభావంతో వచ్చిన సాహిత్యం (2) తెలుగేతర ప్రాంతాలలో వేమన ప్రభావంతో వచ్చిన సాహిత్యం అని రెండు విధాలను ఈ వ్యాసంలో వివరించదలుచుకున్నాను.

ఒక్కమాటలో చెప్పాలంటే వేమనలాంటి కవి వేమనే అనితరసాధ్యమైన విచిత్ర మార్గంలో నడిచిన అపూర్వమైన కవి వేమన, తెలుగు సాహిత్యానికి సంబంధించినంతవరకు సంఘ వ్యవస్థలోని కుళ్ళును బయటపెట్టిన ప్రజా కవుల్లో వేమన ప్రథముడు. అయితే వేమన పేరు చెప్పగానే వీరు వేమనలాగే చెప్తున్నారు అని పేర్కొనగలిగిన కవులు కొందరు కనిపిస్తారు. వీరు వేమన సమకాలీకులు కావచ్చు లేక పూర్వోత్తర కాలాలకు సంబంధించినవారు కావచ్చు. వారిలో వేమనతో పోల్చదగిన అంశాలు తత్త్వంలోగానీ, కవిత్వ సాంప్రదాయంలో కానీ పరిశీలించి రెండు పక్షాలలోని తత్వికాంశాలను పరిశీలించడం కోసం ఈ అధ్యయనం ఉపకరిస్తుందని నా భావన.

విప్లవ సంఘుసంస్కరణ వాదాలను దృష్టిలో ఉంచుకుని తెలుగునాట అటువంటి కవులను పరిగణించినట్లయితే....

వేమనతో పోతులూరి వీరబ్రహ్మం గారిని పోల్చడానికి కాలజ్ఞానం కారణం కాదు. అదే విధంగా మహిమలూ కాదు. వేమన సమకాలానికి చెందిన బ్రహ్మం గారు తన ఆశ్రమంలో శైవ వైష్ణవ దేవతా భేదాలను, హిందూ మహ్మదీయ మతభేదాలను, కులభేదాలను పాటించలేదు. బ్రహ్మణులు మొదలు చండాలుర వరకు అన్ని కులాల వారు ఆయనకు శిష్యులైనారు. ముఖ్యంగా వేమన - వీరబ్రహ్మేంద్రుల తత్త్వాలకు చారిత్రక నేపథ్యం ఒకటే. వేమన దృష్టి ప్రత్యేకంగా పడనిదీ, బ్రహ్మంగారు కృషి చేసినదీ అయిన విషయమొకటుంది. అది హిందూ మహమ్మదీయ మతసామరస్యం. వేమన వలెనే వీరబ్రహ్మం కూడా సామాన్య ప్రజల అజ్ఞానాన్ని పారద్రోలి, వారి కళ్ళు విప్పే ప్రయత్నం చేసాడు. ఆనాటి కుహనా వేదాంతుల, గురువుల వంచనా శిల్పాన్ని బట్టబయలు చేశాడు. ఇద్దరూ కూడా శాస్త్ర

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

గ్రంథాలలోని చిలకపలుకులను వల్లించక స్వానుభవం నుండి వెడలిన ప్రత్యక్ష వేదాంతాన్ని ప్రజలకు భోదిస్తూ, కుల బేధాలను నిరసిస్తూ, విగ్రహారాధనను కూడా ఇద్దరు ఖండించారు.

వేమన — శిలను ప్రతిమజేసి చీకటింటను బెట్టి
మొక్కవద్దు వెర్రి మ౦ఢులారా
జీవులందె గాని శిలలందు లేడయా అంటే

వీరబ్రహ్మంగారు — చిల్లర రాళ్ళకు మ్రొక్కుచు ఉంటే
చిత్తము చెడునుర వోరే వోరే
చిత్తమునందలి చిన్మయ జ్యోతిని
చూచుచు నుండుట సరేసరే

అని చెప్పినా సరే, ఎన్ని పోలికలున్నప్పటికీ వేమనకు ఉన్నంత స్పష్టమైన దృష్టి, ప్రతిఘటనాశక్తి వీరబ్రహ్మంలో కానరావు. అదేవిధంగా వేమనకు ముందున్న అన్నమాచార్యులు కొంతవరకు సంఘసంస్కరణాభిలాషతో కొన్ని కీర్తనలు రావడం జరిగింది. వేమన విప్లవకారుడు, సంఘసంస్కరణా ఉద్యమకారుడు అయితే అన్నమయ్య భక్తి ఉద్యమకారుడు అయినప్పటికీ

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర ` ఆదియు నొకటే।
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొక్కటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే॥

అంటూ ఆ కాలంలో తీవ్రరూపం దాల్చిన వర్ణ వ్యవస్థను తీవ్రంగా నిరసించి సామాన్యులకు సైతం దైవదర్శనం కావాలని కాంక్షించి ఆ కాలం నాటికి ఆ కీర్తన ద్వారా కల్లోలం సృష్టించిన వాగ్గేయకారుడు అన్నమయ్య తన కీర్తనల్లో కులవ్యవస్థను ప్రముఖంగా నిరసించిన అన్నమాచార్యుల వారు భక్తి ఉద్యమకారుడే కానీ వేమనలా సామాజిక ఉద్యమకారుడు, విప్లవకారుడు కాలేకపోయారు. ఆ తరువాత తెలుగు సాహిత్యంలో ఆధునిక కాలంలో అంతటి ప్రభావవంతమైన సంఘసంస్కరణాభిలాష కలిగిన వ్యక్తులుగా గురజాడ, కందుకూరి, కాళోజి మొదలైన పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వేమన లాంటి భావజాలం కలిగిన కవులు వివిధ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

భారతీయ భాషల్లో లేకపోలేదు. అందువలన తెలుగేతర ప్రాంతాలలో వేమన కవిత్వంలో పోల్చదగిన కవులను పరిశీలిద్దాం.

ఉత్తర భారతంలో వేమనతో పోల్చదగిన కవి కబీరు దాసు. ప్రజాకవిగా సంఘసంస్కరణాభిలాషిగా లోకంలో ఆయనకున్న స్థానం అమ0ల్యమైనది. వేమనను కబీరుతో పోల్చడానికి ఉన్నంత వీలు మరే కవితోనూ ఉండదు. ఇతడు కూడా వేమనవలె ఆశు కవితా సాంప్రదాయం నుండి వచ్చినవారు. అదే విధంగా కబీరు కాలం కూడా వేమన వలె అనుమానాస్పదమే. కబీరు ఉత్తర భారతదేశం మొత్తం పర్యటించి ప్రజల భాషలోనే దోహా ఛందస్సులో సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో కులవ్యవస్థను, మతవ్యవస్థను నిరసించి మతాలలోని దురాచారాలను ఖండించి వేసాడు. ఆయన తన తత్త్వాన్వేషణకు అడ్డు వచ్చిన మ0ఢనమ్మకాలను ముఖ్యంగా అవి హిందూ ` ముసల్మాను మతాలు అనే భేదం లేకుండా ఖండించాడు. వేషధారితనం, కులవ్యవస్థ, విగ్రహారాధన మొదలైన పెక్కు అంశాలపై వేమన వలెనే ఆక్షేపిస్తూ అనేకమైన పద్యాలను రాస్తూ

> పాహన్ కూకా పూజయె
> జే జనమ్ నదేయ0 జాట్
> అంధానర్ ఆసాముఖీ
> మోహీ కోపై అట్

అంటూ రాతివిగ్రహాల పూజలను, విగ్రహారాధనను వ్యతిరేఖిస్తూ నిర్గుణవాదాన్ని ప్రచారం చేస్తే, వేమన కూడా విగ్రహారాధనను ఖండిస్తూ

> శివుడు గల డటంచు శిలలకు మ్రొక్కెడి
> వెర్రి జీవులార వెతలు విడుడి
> జీవులందె కాక శిలల నేమున్నది

అంటూ విగ్రహాలకు అభిషేకాలు, వస్త్రధారణలు, పూజలు చేయడం కన్నా సాటి మనుషుల పట్ల మానవత్వాన్ని చూపమని చెపుతున్నారు. అందువల్ల కబీరు మతసామరస్యాన్ని, కొన్ని దురాచారాలను మాత్రమే ఖండిస్తే వేమన మాత్రం సమాజంలోని సకలమైన వైక్లవ్యాలను నిశిత దృష్టితో పరిశీలించి విప్లవాత్మకమైన భావనలతో వ్యతిరేకించడం గమనించవచ్చు. అదే విధంగా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

దక్షిణ భారతంలోనే దాదాపు వేమనకు ప్రతిబింబం అనదగిన కవి మైసూరు రాష్ట్రమున ప్రజాకవిగా ఖ్యాతి చెందినవాడు వేమన సమకాలికుడు సర్వజ్ఞుడు. ఈయన వేమన ఆటవెలదుల వలె త్రిపదలను ప్రయోగించి సర్వజన వ్యవహారమైన భాషలో సంగీతానుగుణమైన లయగతిలో అనేకమైన పద్యాలు రాయడం జరిగింది. వేమన విప్లవ భావాలతో అద్వైతానుభూతితో పద్యాలు రాస్తే సర్వజ్ఞుడు బసవేశ్వర ప్రతిపాదితమైన వీరశైవ మతావలంబకునిగా ఉంటూ వర్ణవ్యవస్థను ఖండిస్తూ అనేకమైన పద్యాలను చెప్పడం గమనించవచ్చు. ముఖ్యంగా సర్వజ్ఞుడు బహుశాస్త్రజ్ఞానం కలవాడు మరియు వ్యక్తీకరణలో వేమన పద్యాలకు ఉన్నంత ధారణానుకూల శిల్పం సర్వజ్ఞుని పద్యాలకూ ఉంది. జనసామాన్యం మాట్లాడుకునే సరళమైన భాష సాఫీగా సాగిపోయే నడక, అందరికి అనుభవంలో ఉన్నపోలికలు, దాపరికం లేని సూటిదనం ఇవన్నీ సర్వజ్ఞుని పద్యాల్లో ఉన్నాయి. సర్వజ్ఞుడు జ్ఞానభక్తిని భోదిస్తూ, అదే మోక్ష సాధనకు మార్గమని విశ్వసిస్తూ, దానికి అడ్డు వచ్చే మఠఢ నమ్మకాలను ఖండించాడు. వేమన వలె సర్వజ్ఞుడు కూడా హేతువాద దృష్టిలో పద్యాలు రాస్తూ కులబేధాలను తీవ్రంగా ఖండించాడు. ముఖ్యంగా

అవయవ గళెల్లరిగె సమవాణి యిరుతిరలు
భవిభక్తి, శ్వపచ శూద్ర వివరింతంబ
కవన్ల వెత్తదు సర్వజ్ఞ

అంటూ మానవులందరికీ అన్ని అవయవాలు సమానంగా ఉన్నాయి కదా అలాంటప్పుడు వీడు ఎక్కువ, వీడు తక్కువ వీడు బ్రాహ్మణుడు వీడు శూద్రుడు అనే భేదం ఎక్కడ నుండి వచ్చిందని సర్వజ్ఞుడు ప్రశ్నిస్తే, వేమన

కులము చేతబట్టి గుంపించ నేటికి
పాదు ఉన్న చోట ప్రబలు విత్తు
ఏటి కులంబింక ఎక్కడ ద్విజుడయా

అంటూ కుల నిరసన తీవ్రంగా తీసాడు వేమన. ఇలా ఇద్దరి అబిమతాలు కన్ని కలిసినప్పటికీ వేమన చేసినంత ధిక్కారం సర్వజ్ఞుడు చేయలేదనీ చెప్పవచ్చు. ముఖ్యంగా వేమన సమాజంలోని మతం కులం, దురాచారాలు, దేవదాసీ వ్యవస్థ మొదలు అన్ని మఠఢాచారాలపై చేసినంత తిరుగుబాటు సర్వజ్ఞుడు చేయలేకపోయాడు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-3, (July-Sept), 2025

అందువలన తెలుగు సాహిత్యంలోనే కాదు, యావత్ భారతీయ సాహిత్యంలోనే వేమనలా సమాజంలోని అన్ని లోపాలను కవితా వస్తువులుగా గ్రహించి, తీవ్ర ధిక్కార స్వరంతో ఎలాంటి భయం, వెరపు లేకుండా, జన సామాన్య భాషలో, దుర్గుణాలు, దురలవాట్లను అధిక్షేపించడంలో అంతటి ధైర్యం చూపిన కవి ఇతరులెవరూ లేరనే చెప్పవచ్చు. తాను చెప్పదలచుకున్న అంశాన్ని సూటిగా, అనుభవ పూర్వకంగా చెప్పడం వలన వేమన సాహిత్యం, పద్యాలు, అతని భావనలు సామాన్య ప్రజానీకంలోకి చొచ్చుకుపోయి పశువుల కాపర్లు సైతం పాడుకునేలా ప్రభావితం చేసినవి. అందుకే వేమన ప్రజాకవి ప్రజలకోసం వచ్చిన కవి.

ఆధార గ్రంథాలు :

1) ప్రజా కవి వేమన - డా॥ ఎన్. గోపి

2) వేమన్నవాదం - ఆరుద్ర

3) వేమన పద్యాలు - శ్రీ నేదునూరి గంగాధరం

4) మనువసు చరిత్రల తులనాత్మక పరిశీలన